# తన అందమే తన శత్రువు

## టి.పి.కులశేఖర్

రోడ్డు మీద ఎడతెరిపి లేకుండా పోతోన్న వాహనాల రొద ఓ ప్రక్క, మరో ప్రక్క రైళ్ళ శబ్దాలు- చిరాగ్గానే వుంది వాతావరణం.

బస్సు కోసం ఎదురు చూస్తున్నాను-

గంట కావస్తోంది- బస్సు రాలేదు.

ఎవరో స్త్రీ ఇందాకట్నుంచి గమనిస్తోంది నన్ను-

ఎవరామె-?

తలమీంచి చీరకొంగు కప్పుకొని వుంది ముఖారవిందం అస్పష్టంగా కనిపిస్తోంది.

ఎప్పుడో చూసినట్టు గుర్తు. "ఎప్పుడు-? ఎక్కడ-?" ప్రశ్నలకి సమాధానం దొరకడానికి ఆమె తన ముఖాన్ని దాచేస్తోంది.

ఆమె కళ్ళు మాత్రం చాలా స్పష్టంగా మిలమిలా మెరిసే కాంతితో ప్రకాశిస్తున్నాయి- ఎప్పుడో చూసిన కళ్ళు- ఎంతో పరిచయమున్న కళ్ళు. జన్మాంతర పరిచయమా?

"ఛ.... ఛ కాదు. ఈ జన్మలోనే- ఎక్కడ చూసాను?" ఆలోచనలతో సతమతమైపోతూ ఆమె వైపే చూస్తున్నాను... కన్నార్పకుండా.. ఆమె ముసుగు తొలగిస్తుందేమో! గుర్తుపట్టొచ్చని-

ఆమె తలమీద ముసుగు తీసి రుమాలుతో ముఖం తుడుచుకొని మళ్ళా కొంగు కప్పుకుంది.

అప్పుడు స్పష్టంగా చూసాను-

"మీరా"

ఆశ్చర్యమనిపించింది. "తనిక్కడ ఒక్కర్తే ఎలా...?" చుట్టూ చూసాను ఆమె తాలూకు మనుషు లెవరైనా వచ్చారేమోనని... ఎవరూ లేరు-

బస్సు వచ్చింది-

ఆమెతో మాట్లాడాలనుకొని అప్రయత్నంగానే బస్సెక్కేసాను-

బస్సు నెమ్మదిగా కదిలింది.

కిటికీ లోంచి తల బయటకు పెట్టి చూసాను.

ఆమె నా వైపు చూసింది- "తను నన్ను గుర్తుపట్టిందన్న మాట"

బస్సు స్పీడందుకుంది- మస్తిష్కం ఆలోచనా స్రవంతికి ఆనకట్ట వేసేస్తూ... గతంలోకి తొంగి చూసింది-!

* * * * * *

గోవిందరాజులు దగ్గర చుట్టం.

అమ్మా నాన్నల బలవంతం మీద, నాకు గోవిందరాజుల మీదుండే అభిమానం వల్ల... వాళ్ళ చెల్లి పెళ్ళికని రామతీర్థం వెళ్ళాను. గోవిందరాజులు బస్సు దగ్గరకు వచ్చి ఊరి దగ్గరుండి ఇంటికి తీసుకెళ్ళాడు-

చుట్టరికమనే గాని ఎప్పుడూ గోవింద



రాజు ఇంటికి వెళ్ళలేదు నేను. అదే మొదటిసారి. తను మాత్రం వైజాగ్‌లో పని వున్నప్పుడల్లా వచ్చి మా యింట్లో రెండ్రోజులుండి వెళ్తూంటాడు.

"చాలా రోజులైందిరా నిన్ను చూసి.." నడుస్తూ అన్నాడు గోవిందరాజులు.

"అవును. నువ్వీమధ్య వైజాగ్ రాలేదు."

"నేను రాలేదు సరే, నువ్వు ఒక్కసారేనా మా వూరు వచ్చేవా?"

"ఇప్పుడు వచ్చేను కదరా..." నవ్వుతూ అన్నాను.

"చాల్లే! చెల్లి పెళ్ళికి అమ్మ నాన్న కూడా వస్తారనుకున్నాను. నువ్వు ఒక్కడివే వచ్చేవు...." అన్నాడు.

"నీకు తెలీని విషయం కాదు కదరా! నాన్నగారికి ఆఫీసు పని. అమ్మ నాన్నగారికి వెనకాలే వుండాలి. నేను రెండ్రోజులు లీవ్ పెట్టి వచ్చేను. నేను కూడా రాకపోతే నువ్వు చిన్నబుచ్చుకుంటావని...."

"థాంక్స్! నా మీదుండే అభిమానం అలాంటిదిరా నీకు..."

నిజమే. గోవిందరాజులు చుట్టమైనా... ఫ్రెండ్‌లా మూవ్ అవుతాడు.

యిల్లు చేరాం.

"అమ్మా! ఎవరొచ్చేరో చూడు... బయట నుంచే అరిచేడు గోవిందరాజులు.

"వస్తున్నా నుండరా రాజూ! ఎవరొచ్చేరు...?" అంటూ వర్ధనమ్మ గారు బయట కొచ్చేరు.

"నమస్కారం పెద్దమ్మ గారూ! బాగున్నారా?" అడిగేను. ఆమె వరసకి పెద్దమ్మ అవుతారు నాకు.

"బావున్నాను బాబు! అమ్మా నాన్న రాలేదా? కులాసాగా వున్నారా?"

"రాలేదండి. నేను ఒక్కడ్నే వచ్చేను."

"రాజూ! శ్రీకాంత్‌ని లోపలికి తీసుకెళ్ళి... కాఫీ, టిఫిన్ ఏర్పాటు చెయ్యి..."

అంటూ ఆమె వెళ్ళిపోయారు-

"రారా," అంటూ గోవిందరాజులు లోపలికి తీసుకెళ్ళాడు.

పెళ్ళికి రావల్సిన చుట్టాలందరూ ఇంచుమించు వచ్చేసారప్పటికే. మర్నాడే పెళ్ళి. ఇల్లంతా.... బంధు వర్గంతో ... కళ

కళ లాడి పోతోంది.

అందరి మధ్యా ఎలా వుండాలి? సిగ్గు వేసింది- పరిచయస్థులైతే పర్వాలేదు.

కానీ ముక్కూ, మొహం తెలీని వాళ్ళ మధ్య.... కొంచెం యిబ్బంది ఫీలయ్యాను.

"నాకు తెల్సురా నువ్వు యిలాటి ప్రదేశంలో వుండలేవని నీకు స్పెషల్‌గా మేడ మీద రూమ్ వుంచేను..." అన్నాడు గోవిందరాజులు-

"హమ్మయ్య, థాంక్స్‌రా" అంటూ వాడితో పాటు మేడ మీద గదిలోకి వెళ్ళాను.

"ఇదే నీ రూమ్" అంటూ రూమ్ తలుపులు తీసాడు.

లోపలికి వెళ్ళి సూట్ కేస్ తెరిచి లుంగీ తువ్వాలు తీసుకొని.... బట్టలు మార్చుకున్నాను.

ఇప్పుడే వస్తాను అని వెళ్ళి కాఫీ టిఫిన్‌తో తిరిగి వచ్చేడు గోవిందరాజులు.

కాఫీ, టిఫిన్ పూర్తి చేసుకొని... విశ్రాంతికి ఉపక్రమించేను.

"ఒరే నాకు బోలెడు పనుంది. సాయంత్రం కలుస్తాను. నీకు ఏమవసరమైనా క్రింద అమ్మకి కబురు పెట్టు, మొహమాట పడకు" అంటూ గోవిందరాజులు వెళ్ళిపోయెడు.

బెడ్ షీట్.... దులిపి వేసుకొని, బెడ్ మీద పడుకున్నాను-

★ ★ ★ ★ ★ ★

ప్రయాణపు బడలిక వల్ల నిద్ర బాగా పట్టేసింది.

గోవిందరాజులు వచ్చి లేపితేనే గాని తెలివి రాలేదు-

'టీ' పట్టుకొని వచ్చి లేపేడు గోవిందరాజులు. టీ తాగేసి, ముఖం కడుక్కొని అలా వూరు చూద్దామని బయల్దేరుదామనుకున్నాను.

గోవిందరాజులతో చెప్పాను- "ఎలాగూ రెండ్రోజులుంటావు కదా! ఎల్లుండి చూపిస్తానులే" అన్నాడు

'సరే' అని ముఖం కడుక్కొని, పౌడర్ రాసుకుని... నీట్‌గా తయారయి గోవిందరాజులు చెల్లెలు నీరజని పలకరించడానికని వెళ్ళాను-

ఆమె క్రింద గదిలో వుంది.



గది దగ్గర కెళ్ళేను. చుట్టూ ఆడవాళ్ళందరూ ఉన్నారు. మధ్యలో నీరజ వుంది. గదిలోకి వెళ్ళకుండా గుమ్మం దగ్గర నుంచే లోపలికి చూసేను.–

ఆమెను ముస్తాబు చేస్తున్నారు అమ్మలక్కలందరూ. వర్ధనమ్మగారు నన్ను చూసారు–

"రావోయ్ శ్రీకాంత్" పిలిచేరు–

లోపలికి వెళ్ళేను–

"ఏమ్మా నీరజా, బావున్నావా?" పలకరించేను–

"బాగున్నానన్నయ్యా" తలదించుకొనే సిగ్గుతో నవ్వుతూ చెప్పింది–

"ఏవండీ వర్ధనమ్మగారూ! ఎవరండీ ఈ కుర్రాడు?" ఎవరో ఒకామె అడిగింది.

"మా చుట్టాల కుర్రాడు బ్యాంక్‌లో పన్చేస్తున్నాడు..."

పెళ్ళికూతురులా సిగ్గుతో తల వంచుకొని నిల్చున్న నేను తలెత్తి చూసాను–

నేను తప్ప అక్కడందరూ ఆడవాళ్ళే...

సిగ్గు వేసింది– "వస్తానండీ" అంటూ బయటకి వచ్చేస్తూంటే–

ఒకామె ఎదురు పడింది–

ఆమె అప్పుడే లోపలికి వస్తోంది–

"అప్సరసా?" ఆ క్షణంలో అనుమానం వేసింది–

ఆమె కళ్ళలోకి చూసాను–

చెప్పలేని ఆకర్షణ. ఆమె పల్చగా వుంది... గడ్డిలో కూర్చొని లేస్తే వంగిన

## తన అందమే తన శత్రువు

గడ్డి త్వరితంగా లేచి నిలబడుతుందా...?" అన్నట్టు–

చాలా అందగత్తె. మన్మధుని విల్లులాగ వంగుతుంది–

బంగారం వన్నె కన్నా ఎక్కువే.

ఆకుపచ్చ రంగు సౌత్ కాటన్ శారీ ఆమె కట్టుకోవడం వల్ల ఆమెకా అందం వచ్చిందా? లేక ఆమె కట్టుకోవడం వల్ల ఆ చీరకి అందం వచ్చిందా? ఆశ్చర్యం అనుమానం ఏకకాలంలో కలిగేయి ఆమె నా వైపు ఒక్కసారి చూసి తల దించుకొని లోపలికి వెళ్ళిపోయింది.

"రావే మీరా! ఇంత లేటేంటి...?"


బయటకు వచ్చేస్తున్న నా చెవిన పడ్డాయి ఆ మాటలు.

అంటే–? ఆమె పేరు "మీరా"–

వండర్‌ఫుల్ నేమ్! అందరూ దేవుడిపేర్లో, దేవతల పేర్లో పెట్టుకుంటారు. కానీ దేవుణ్ని స్మరించిన వాళ్ళ పేర్లు విస్మరిస్తారు. అతి కొద్ది మందికి మాత్రమే వాళ్ళు గుర్తుంటారు. ఆ మహానుభావుల పేర్లు పెట్టుకొని వాళ్ళు కూడా వాళ్ళంత గొప్పవాళ్ళు కావాలని కోరుకుంటారు.

నేను మెచ్చిన, నాకు యిష్టమైన పేరు 'మీరా'.

కొందరికి కొందర్ని చూడగానే వాళ్ళ మీద 'గుడ్ ఇంప్రెషన్' కలుగుతుంది.




కొందరికి కొందరి పేర్లు తెలియగానే ఆ పేర్లో ఉండే విశేషాన్ని బట్టి కూడా వాళ్ళని చూడాలనిపిస్తుంది.

ఆమెను చూడగానే – ఏదో భావన కలిగింది.

ఆమె పేరు 'మీరా' అని తెలియగానే– ఆమెను మళ్ళీ మళ్ళీ చూడాలని ఆమెతో మాట్లాడాలని..... ఆమెతో కలిసి కొన్ని మధుర క్షణాలు గడపాలని...." ఇలా ఎన్నో ఎన్నెన్నో ఆశలు చిగురించేయి.

ఆమె గురించి నేను యింతగా ఆలోచిస్తున్నాను–

"ఆమె నా గురించి ఆలోచిస్తోందా–?"

* * * * * *

పెళ్ళి ముహూర్తం దగ్గర పడింది.

ఆరు బయట పందిరి వేసారు. రాత్రి కావటం వల్ల పందిరి చుట్టూ ట్యూబ్ లైట్స్ పెట్టించేరు.

పెళ్ళి పందిరి కళకళలాడుతోంది.

సెంటు వాసనలు గుప్పు మంటున్నాయి.

అమ్మలక్కల జడల్లో పుష్పాలు గుభాళిస్తున్నాయి.

మంగళ వాద్యాలు మ్రోగుతున్నాయి.

నా కళ్ళు కనపడని "మీరా" కోసం వెదుకుతున్నాయి.

వెన్నెల వెలుగుల్ని వెదజల్లుకుంటూ బంగారు తీగెలా మెరుస్తూ నా కళ్ళ ముందు ప్రత్యక్షమైంది 'మీరా'.

ఆమె సౌందర్యాన్ని చూసి మనసు మూగబోయింది.

"తీసుకోండి" అంటూ కర్పూరపు పుల్ల చేతికందించింది.

కర్పూరపు పుల్ల తీసుకుంటూంటే ఆమె చేతి వేళ్ళు నా చేతి వేళ్ళకి తగిలేయి. నరాలు జివ్వుమన్నాయి.

నవ్వుతూ ఆమె వెళ్ళిపోయింది.

అందాలరాశి మీరా గురించే క్షణకాలం నా ఆలోచనంతా.

కనులు తెరచినా–

కనులు మూసినా– 'మీరా' కనపడుతోంది'.

ముహూర్తం వేళయ్యింది.

నాదస్వరం మ్రోగుతోంది.

మంగళ సూత్రధారణం అయిపోయింది.

పెళ్ళికి వచ్చిన వారంతరూ లేచి వెళ్ళిపోతున్నారు.

చుట్టాలు వాళ్ళ వాళ్ళ బసలకి వెళ్ళిపోతున్నారు.

మీరా నా వైపు చూసి నవ్వింది.

నేనూ నవ్వాను.

ఆమె వెళ్ళిపోయింది.

నేను కూడా మేడ మీద నాకిచ్చిన రూమ్‌కెళ్ళిపోయేను.

* * * * *

పెళ్ళికి వచ్చిన వాళ్ళందరూ ఎవరి వూళ్ళకు వాళ్ళు వెళ్ళిపోతున్నారు.

రెండ్రోజులుండి వెళ్తామని లీవ్ పెట్టి వచ్చేను.

తోట చూస్తానంటే వర్ధనమ్మగారు పదేళ్ళ కుర్రాడ్ని సాయం పంపించేరు.

పదేళ్ళ కుర్రాడితో తోటలో ప్రవేశించేను.

మా వెనకాల ఏదో పక్షుల చప్పుడయి వెనక్కి చూసాను.

"మీరా"? ఆశ్చర్యంతో అన్నాను.

"అవును. ఏమిటి సంగతి-?"

"......."

ఇప్పుడామెతో ఎలా మాట్లాడాలనేదే పెద్ద సమస్య-

"ఏంటండి అలా మౌనంగా వుండిపోయేరు...?"

"ఏమోనండీ! ఒక వ్యక్తికి మరో వ్యక్తి మీద 'ఇష్టం' అనేది ఏర్పడటానికి చాలా ఫాక్టర్స్ వర్క్ చేస్తాయి. మరి మీలో ఏయే అంశాలు నాకు 'ఇష్టం' కలుగజేశాయో నాకు తెలీదు..."

"మీరంటే నాకు ఎందుకు యిష్టం కలిగిందో చెప్పనా...?"

"చెప్పండి" ఆతృతగా అడిగేను.

"చూడగానే- మీకు ఈ జీవితాన్ని అంకితం చెయ్యాలనిపించింది".

"అంటే తను నన్ను...??"

"......."

తోటంతా ఇద్దరం కలిసి తిరిగేం- ఎప్పుడు వెళ్ళిపోయేడో తెలీలేదు వర్ధనమ్మగారు పంపించిన పదేళ్ళ కుర్రాడు.

"అబ్బా! ఎంత రాత్రయిపోయిందో! ఇంక వెళ్ళిపోదామా ఇంటికి?" అందామె.

నేనింక నిభాయించుకోలేక పోయేను.

ఆమెను నా రెండు చేతుల్లో పట్టుకొని... ఆమె పెదవులపై ముద్దు పెట్టేను. హఠాత్సంఘటనకి ఆమె బిత్తరపోయింది. కళ్ళు ఎర్రబడటం చీకట్లో కనిపించలేదు.

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. పెళ్ళి కూడా చేసుకుంటాను..."

ఆమె నిశ్శబ్దంగా వుండిపోయింది.

ఆమె ముఖం చీకట్లో వుండటం వల్ల ఆమె ముఖ భావాలు తెలుసుకోవటం సాధ్యం కాలేదు.

ఇద్దరం ఇంటి ముఖం పట్టేం...

* * * * *

"నీకు తెలీదనుకుంటాను. మీరా కేరెక్టర్ మంచిదికాదు." ఇంటికి రాగానే అన్నాడు గోవిందరాజులు.

అదిరిపడ్డాను.

ఏదయితే వినగూడదని ఆశపడుతూ వచ్చేనో అదే వినబడుతోందిప్పుడు. ఆమె మీద అల్లుకున్న ఆశలూ, అనుబంధాలు అన్నింటికీ సడన్ బ్రేక్ వేసినట్లనిపించింది-

"నీకెలా తెలుసా విషయం...?"

"చాలామంది- ఆమెతో చనువుగా వుండేవాళ్ళు చెప్పారు".

"ఎవరు వాళ్ళు?"

"......."

"వాళ్ళు తమ కళ్ళతో నే చూశారా?"

"చూడు మనక్కావల్సింది ఆర్గ్యుమెంట్ కాదు. నీ మంచి కోరేవాణ్ణి కాబట్టి చెప్తున్నాను. ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నావు. ఒకటి పది సార్లు ఆలోచించుకో...." అంటూ వెళ్ళిపోయేడు.

అతని మాటలు విద్యుద్ఘాతంలా శరీరాన్ని తాకేయి. ఆమెతో కలిసి జీవితం పంచుకుందామనుకుంటున్న సమయంలో ఆమె గురించి ఇలా వినటం-

మనసును దగ్ధం చేసిందొక విషాద వీచిక-

* * * * *

అమ్మాయి ఆనర్సు రాసిందని రాజశేఖరం గారికి తెలుసు. ఊహలు కట్టుకుంటూన్న వయసులో వుందని కూడా తెలుసును. కానీ పెళ్ళీడు కొచ్చిందని మాత్రం వారు గమనించలేదు. తన పెళ్ళి విషయం తానే స్వయంగా వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నదని వారికి తెలియదు.

## రేఖ అంటే మజాకా?



ముకేష్ అగ్రవాల్ ఆత్మహత్య దెబ్బతో రేఖ ఇక సినిమాల్లో నటించదని ఊహాగానాలు చేసిన వాళ్ళంతా దెబ్బతిన్నారు. ముందుగా ఒక పత్రికమీద కేసు పెట్టి, ముకేష్ చావుకి తనకీ ఏమీ సంబంధం లేదని నిరూపించుకుంది. కె. సి. బొకాడియా చిత్రం 'ఫూల్ బనే అంగారే' షూటింగ్‌లో పాల్గొంది. కొన్ని ముఖ్యమైన పత్రికల సంపాదకులతో మాట్లాడింది. అంతేకాదు, వాళ్ళని తనతో 'ఫూల్ బనే అంగారే' షూటింగ్‌కి మద్రాసుకూడా తీసుకెళ్ళింది. జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తగలవచ్చు. అంతమాత్రంచేత కెరీర్ వదులుకోవటం తెలివైన పని కాబోదు! ఈవిధంగా రేఖ తెలివైనదని నిరూపించుకొంది. ఏమనుకున్నారు మరి! రేఖ అంటే మజాకా?

\- యస్.బి.ఆర్.

మృదువుగా, ధ్వని మాత్రంగా, లౌక్యంగా, అంత నేర్పుగా ఆ విషయం ఆమె ప్రస్తావిస్తోందంటే నమ్మశక్యం గాకుండా వుంది వారికి.

"ఆడపిల్లలు ఎంత తొందరగా ఎదిగిపోతారు." అనుకున్నారు. ఆ విషయం వారికి అప్పుడే తెలియవచ్చినట్లు ఆశ్చర్యం కలిగింది.

"ఆయన బ్యాంక్‌లో పని చేస్తున్నారు. పేరు శ్రీకాంత్" చెప్పింది మీరా నిశ్శబ్దాన్ని తొలగిస్తూ-

"ఏమోనమ్మా, నీ కిష్టమై ఆ కుర్రాడు, వాళ్ళ పెద్దలు ఒప్పుకుంటే అలాగే కానీయమ్మా. మధ్యలో నాదేముంది....?" రాజశేఖరం గారన్నారు.

మీరా కళ్ళలో ఆనందం కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

ఆయన తృప్తిగా ఆమె వైపు చూసి నవ్వేరు.

ఆమె సిగ్గుతో తల దించుకుంది.

★ ★ ★ ★ ★

తెల్లవారింది-

మీరాకి ఉత్తరం రాస్తానని చెప్పి ప్రయాణమయ్యాను.

ఆమె సంతోషంగా, దిగులుగా.... వీడ్కోలు చెప్పింది.

మా వూరు వచ్చేసాను. మీరా గురించి చెప్పాను. అమ్మా నాన్నలకి. పెళ్ళి కూడా చేసుకుంటానని చెప్పాను. గోవిందరాజులు 'మీరా' మంచిది కాదని నాన్నకి ఉత్తరం రాసాడు.

నాన్న మీరాతో పెళ్ళి విషయం మర్చిపొమ్మన్నారు.

బస్సు నెమ్మదిగా ఆగింది. బస్సు దిగి యింటి వైపు నడుస్తున్నాను. రోడ్డు మీద వాహనాలు పోటీపడుతున్నాయి.

ఆటో ఒకటి నా ప్రక్క నుంచి నెమ్మదిగా వెడుతోంది.

"మీరా". ఆటోలో వున్న మీరాని చూసి పిలిచేను.

ఆటో ఆపి తను దిగింది.

"ఇందాకా చూసాను. ఒక్కర్తివే వచ్చేవా?" దగ్గరగా వెళ్ళి అడిగేను.

"ఈ జీవితానికిక ఒంటరి తనమే మిగిల్చేడు భగవంతుడు...." దుఃఖంతో ఆమె గొంతు పూడుకుపోయింది.

అర్థం కాలేదు. ఏంటని అడిగేను.

"నమ్మించి మోసం చేసేరు మీరు.... పెళ్ళి చేసుకుంటానని చెప్పి కనీసం మళ్ళా కనపడలేదు. గోవిందరాజులు మాటలు విని నాకు అన్యాయం చేసారు...." ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి.

"మీరా! నువ్వు నన్ను అర్థం చేసుకోవడంలేదు. గోవిందరాజులు నాన్నకి ఉత్తరం రాసేడు. నాన్న మన పెళ్ళికంగీకరించలేదు. అదిసరే నువ్వేంటి ఇలా... ఇక్కడ-?"

మీతో చెప్పినట్లే అందరికీ చెప్పి నాకొచ్చిన పెళ్ళి సంబంధాలన్నీ చెడగొట్టేడు గోవిందరాజులు. ఒక రోజు మా అమ్మా నాన్న లేని రోజు మా యింటికొచ్చి "మీరా నేనే నీ పెళ్ళి సంబంధాలన్నీ చెడగొడుతున్నాను. ఎందుకో తెల్సా. అందమైన నిన్ను ఇంకోడు అనుభవించడం, నేను సహించలేను. నువ్వు నాకు సుఖాన్నియ్యి.... నువ్వు కోరుకున్న శ్రీకాంత్‌కి నచ్చచెప్పి నీ పెళ్ళి అతనితో జరిగేట్టు చేస్తాను" అన్నాడు. అందుకు నేను అంగికరించలేదు. అతను బలవంతం చేసేడు. నేను ప్రతిఘటించేను. కానీ అతని పశుబలం ముందు నా బలం చాలలేదు. నేను అతనికి లొంగిపోయేను. అతను నన్ను బలాత్కరించేడు. అప్పుడే వచ్చిన నాన్న జరుగుతున్న దారుణం చూసి గుండె ఆగి మరణించేరు. మా ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. పదహారేళ్ళ కుర్రాడి దగ్గర నుంచి డెబ్బయ్యేళ్ళ ముసలాడి వరకూ ప్రతి ఒక్కరూ నా వైపు కాంక్షతో చూసేవారు. పాడు చేయబడిన నన్ను చూసి అందరూ సుఖాన్నివ్వమని వేధించేవారు. అది భరించలేక ఆత్మహత్య చేసుకోబోతూంటే, ఎవరో పట్టుకొని ఆపి పట్నం తీసుకు వచ్చి... బలవంతంగా వ్యభిచారంలోకి దింపేరు. డబ్బు తీసుకుంటున్నారు. ఉద్యోగం పేరు చెప్పుకొని బస్తీలో నేనిలా... నెలనెలా యింటికి డబ్బులు పంపిస్తున్నాను. ఎలాగో ఒకలాగ నా కుటుంబాన్ని పోషిస్తున్నాననే సంతోషం నాకుంది. కానీ ఇంత నీచమైన స్థితికి దిగజారటానిక్కారణం నా అందమని తెల్సింది. నా అందమే చూసి గోవిందరాజులు నా నుండి సుఖం కోరుకున్నాడు. నన్ను బలాత్కరించేడు. నన్ను ఈ స్థితికి దిగజార్చేడు. నా అందమే నాకు శత్రువైపోయింది...."

ఆమె అందాన్ని నిందించుకుంటూ రోదిస్తోంది.

"ఏమ్మా ఇంక వస్తావా....?" ఆటోలో వెనకాతల కూర్చున్నాతాయన పిలిచేడు.

"వస్తున్నా....! వస్తాను శ్రీకాంత్" అంటూ వెళ్ళిపోయింది.

నేనా షాక్ నుంచి ఇంకా తేరుకోలేదు-

అంటే "తన అందమే తనకు శత్రువా-?" కళ్ళంట నీళ్ళు కారుతున్నాయి. ○

